Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం, 04 అక్టోబర్ 2024
పేజీలు: 02



**సూర్య (నేటి దిన పత్రిక)లో**

**రిపోర్టర్స్ కావలెను.**

నసరుల్లాబాద్, రామారెడ్డి, తాడ్వాయి, మహమ్మద్ నగర్, పెద్ద కొడపగల్, బిచ్కుంద, జుక్కల్ మండలం, దోమకొండ, మద్నూర్ లలో రిపోర్టర్స్ కావలెను..

సంప్రదించండి

**7207010600, 9849110524**

## చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి.

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్.



నాగిరెడ్డిపేట్ మండలం లోని చిన్న ఆత్మకూరు గ్రామానికి చెందిన మాజీ 10 వ వార్డ్ సభ్యుడు ముజ్జు కుమారుడు అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జుబేర్ ను గురువారం స్థానిక మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, పరామర్శించారు. యోగక్షేమాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం పై ఆస్పత్రిలోని డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## ప్రారంభమైన దేవి శరన్న నవరాత్రులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 03

దేవీ నవరాత్రులు అనేది భారతదేశంలో అత్యంత ముఖ్యమైన హిందూ పండుగలలో ఒకటి. ఇది ప్రతి సంవత్సరం శరదృతువులో, ఆశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్యా తర్వాత మొదలై విజయదశమి (దసరా) వరకు 9 రోజులు జరుపుకొనే వేడుకను దేవి శరన్నవరాత్రులు అంటారు. గురువారం రెంజల్ మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రులు ప్రారంభం కావడంతో అమ్మవారి విగ్రహాలను మూర్తులను బాజా భజంత్రీల మధ్య ఊరేగింపు చేపట్టారు. ప్రతిష్టాపన చేపట్టిన నుండి తొమ్మిది రోజులపాటు అమ్మవారికి వివిధ రూపాలలో అలంకరణలు చేపట్టి, నైవేద్యాలను సమర్పించి,భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, మాజీ ఎంపిటిసి కిషోర్, గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ రంజిత్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, మండప నిర్వాకులు, మాలధారణ భక్తులు, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే..






నిజామాబాద్, అక్టోబర్ 3, సూర్య మేజర్ న్యూస్ : నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ భూమి పూజ నిర్వహించారు. గురువారం నగరంలోని 20వ డివిజన్, 16వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతుకిరణ్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ., మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటేశ్వర్ బ్యాంకు కాలనీలో 10లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, 16వ డివిజన్ లో ఎం కె గార్డెన్ సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్ కు రూ.10లక్షలు మంజూరయ్యాయన్నారు. నగర అభివృద్ధి, సుందరీకరణకు తగిన నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 14వ,15వ ఆర్థిక సంఘం బకాయిలు చెల్లించని కారణంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా ఆగిపోయినాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేసి నగర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నగరంలో డివిజన్ కి మరో 10లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల చేయాలనీ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 20వ డివిజన్ కార్పోరేటర్ న్యాలం రాజు, 16వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు 'భరోసా' ఏది..?

- వానాకాలం సీజన్ ముగిసిన అందని పెట్టుబడి సాయం
- రైతు భరోసా, రుణమాఫీ కోసం రైతుల ఎదురుచూపులు
- రైతు భరోసా రాక.. రుణమాఫీ కాక
- అయోమయంలో రైతులు
- రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులకు స్పష్టత కరువు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతాంగం
- ఇప్పటికైనా ఖచ్చితమైన తేదీ ప్రకటించి రైతులకు హామీ ఇవ్వాలి





సదాశివనగర్, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్

రైతు భరోసా రాక.. రుణమాఫీ కాక రైతుల్లో అయోమయం నెలకొంది. రైతులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్దిష్టమైన తేదీ చెప్పక పోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్టరేషన్లో రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానా 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం, అలాగే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చింది. వానాకాలం సీజన్ ముగిసిన రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. జూన్ నెలలో ఇవ్వాల్సిన రైతులకు పెట్టుబడి సాయం సీజన్ ముగిసిన ఇవ్వకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరికే రుణమాఫీ చేసి మమ అనిపించింది. రైతు భరోసా, రుణమాఫీ పై స్పష్టత కరువైంది. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ రైతులకు దారుణంగా వెన్నుపోటు పొడిచింది. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి రైతుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రిక్తహస్తం చూపింది. హామీలు అమలు చేయక చేతులు ఎత్తేసింది. ప్రభుత్వం మారిన పథకాల పేరు మార్చిన రైతుల తలరాత మారలేదని రైతులు ప్రభుత్వం పై మండిపడుతున్నారు. ప్రభుత్వ హామీలు నీటి మీద రాతలే.. రైతులకు కొతలే అని రుజువైందని అన్నారు. రెండు

# బాన్సువాడ లో ప్రారంభమైన విగ్నేశ్వర షాపింగ్ మాల్.

## ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన **విగ్నేశ్వర షాపింగ్ మాల్** గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ స్పీకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై షాపింగ్ మాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యజమాని గణేష్ మాట్లాడుతూ., పట్టు, ఫ్యాన్సీ, హై-ఫ్యాన్సీ, చుడీదార్స్, వెస్టన్‌వేర్, మెన్స్ బ్రాండెడ్, కిడ్స్ వేర్, ఎథినిక్ వేర్‌లను అందుబాటులో ఉంచుతూ, సరసమైన ధరలకే కుటుంబంతో సహా అందరు మెచ్చే నచ్చే దుస్తులతో పాటు మార్కెట్ ధరలకన్నా స్పెషల్ డిస్కౌంట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున బాన్సువాడ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# నిబంధనలు పాటించాల్సిందే: ఏ. సి.పీ

**భీమ్‌గల్, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు డి.జే శబ్దాలతో ఇబ్బందులు పడుతున్నారని , ఇటీవల ప్రభుత్వం తెచ్చిన నూతన మార్గదర్శకాలను పాటించాలని ఆర్మూర్ ఏ.సి.పీ. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు భీమ్‌గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్లో భీమ్‌గల్ సర్కిల్ పరిధిలోని భీమ్‌గల్,ఏర్గట్ల,కమ్మర్ పల్లి,మోర్తాడ్ మండలాలకు చెందిన డీజే ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న వివిధ చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘిస్తూ కొందరు బహిరంగ ప్రదేశాల్లో డీజేతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి అటువంటి పరికరాలను ఉపయోగించడం వల్ల సామాన్య ప్రజలకు అసౌకర్యం, ఆటంకాలు, విసుగు,చికాకు,మానవ ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుందని అన్నారు.సమీప పరిధిలోని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ నుండి లైసెన్స్,వ్రాతపూర్వక అనుమతి పొందకుండా సౌండ్ సిస్టమ్ ఉపయోగించడం నిషేధమన్నారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు సౌండ్ సిస్టం వినియోగాన్ని నిషేధించడం జరిగిందన్నారు.ఎవరైనా చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ సిఐ నవీన్, ఎస్సైలు మహేష్,రాము, అనిల్ రెడ్డి,విక్రం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు నిలిపివేత.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్** : జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పనులను నిలిపివేస్తున్నట్టు ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ విజయ్ సారధి తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయడంలో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ బుదవారం స్థానికులు రాస్తారోకో జరిపారు. దీంతో గురువారం ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ విజయ్ సారధి మండల కేంద్రానికి వచ్చి ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలు పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రోడ్డు కిరువైపులా 15 మీటర్ల దూరంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా, కొందరు పలుకుబడి దారుల భవనాల వద్ద 14 మీటర్లకే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని, మిగతా చోట్ల 15 మీటర్ల దూరంలోనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు డీఈ దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంలో అందరికీ ఒకేలా న్యాయం చేయాలని స్థానికులు కోరారు. అనంతరం డీఈ విజయ్ సారధి విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ స్థంబాల ఏర్పాటు విషయంలో ప్రజల నుంచి అభ్యతరాలు ఉన్నందున నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను కోరుతామన్నారు.అప్పటి వరకు విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులను, విద్యుత్ పనులను నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎల్లారెడ్డి ఏడీఈ సుదర్శన్ రెడ్డి, స్థానిక లైన్ ఇన్స్పెక్టర్ సురేందర్, లైన్ మెన్ శశికాంత్ రెడ్డి తదితరులున్నారు.



**మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం.** **సదాశివనగర్, అక్టోబర్ 03, సూర్య మేజర్ న్యూస్ : సదాశివనగర్ మండలంలోని యాచారం గ్రామపంచాయతీలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మాలోత్ సంగనాయక్ కు గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మా గ్రామానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంగ నాయక్, యాచారం తాజా మాజీ సర్పంచ్ లతా రమేష్, బల్య నాయక్, సంతోష్ నాయక్, మంగ్యా నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**

# రైతుకు 'భరోసా' ఏది..?

( మొదటి పేజీ తరువాయి )



లక్షల పైన రుణ%శీ% ఉన్న రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుండి స్పష్టత లేకపోవడంతో అయోమయం నెలకొంది. రుణమాఫీ 2024 పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 9వ తేదీని కట్ ఆఫ్ తేదీగా తీసుకుంది. అప్పటివరకు రైతులు తీసుకున్న పంట రుణం వడ్డీతో కలిపి ఒక కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు మాఫీ చేస్తానని హామీ ఇచ్చింది. 2 లక్షల లోపు రైతులకు మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ నడుస్తుంది. వివిధ కారణాల వల్ల కొందరికి మాఫీ కాలేదు. రెండు లక్షల పైనున్న రైతులకు పెండింగ్ పెట్టింది. 9 నెలలు దాటిపోవడంతో రోజురోజుకు బ్యాంకుల్లో వడ్డీ పెరుగుతుంది. రబి సీజన్ ప్రారంభమై%శీ%ది. రెన్యువల్ చేస్తే మాఫీ వర్తిస్తుందా చేసుకోకుంటే నష్టపోతామా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తుందేమోనని రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే రైతు భరోసా రుణమాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా పోల్కంపేట్ ను నిర్మించు కోవాలి

## డిఎల్పిఓ సురేందర్

**లింగంపేట్,అక్టోబర్ 03 సూర్య,మేజర్ న్యూస్**






ప్లాస్టిక్ రహిత గ్రామంగా పోల్కంపేట్ గ్రామాన్ని తీర్చిదిద్దుకోవాలని డిఎల్పిఓ సురేందర్ అన్నారు.గురువారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో స్వచ్ఛత సేవ వక్షోత్సవంలో భాగంగా గ్రామంలోని నెహ్రూ మహిళా సంఘం అభ్యర్థి కీసరి భూమవ్వ ఏర్పాటు చేసుకున్న స్టీల్ బ్యాంకును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు శాలువులతో ఘనంగా సన్మానించి ఐడి కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఎం కోఆర్డినేటర్ నారాయణ,ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి,పంచాయతీ కార్యదర్శి అశ్వక్,ఐకెపిసిసి మన్సూర్ ఖాన్,సిఏ నవనీత రాణి,వివిధ గ్రామాల కార్యదర్శి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఒకరి నిర్లక్ష్యానికి, మరో నిండు ప్రాణం బలి

**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 03**



ఒకరి నిర్లక్ష్యానికి మరో వ్యక్తి నిండు ప్రాణం బలి పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గుత్ప గ్రామానికీ చెందిన కల్లెడ ప్రసాద్ (36) అనే వ్యక్తి నిజామాబాద్ సుభాష్ నగర్ లో గల టిఫిన్ సెంటర్ లో వంట పని చేస్తుంటాడు. గురువారం స్వ గ్రామనికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మామిడిపల్లి శివారులో హైవే రోడ్డుపై నిర్లక్ష్యంగా నిలిపి ఉంచిన అశోక్ లీలాండ్ గూడ్స్ వాహనాన్ని ఢీకొని తీవ్ర గాయాల పాలై మరణించడం జరిగింది.మృతిని తమ్ముడు కల్లెడ శంకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



